



నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే ముస్తఫా

పట్నంబజారు: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. నియోజకవర్గంలోని 15, 51 డివిజన్లలో శనివారం రూ. కోటి వ్యయంతో పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైఎస్సార్ సీపీ మహిళా నేత నూరిఫాతిమా, నేతలు చెన్నుపాటి వెంకటరమణ, శ్రీనివాస్, హైదర్, భాస్కర్, కుమారి, వెంకట్రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్‌యాదవ్ పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, నేతలు

కావలెను
గుంటూరు పట్టాభిపురంలో NCC పార్క్ స్క్వేర్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్, ఎలక్ట్రీషియన్ & ప్లంబర్స్ కావలెను.
8008662142

మొక్కలు నాటిన వైఎస్సార్ సీపీ నేతలు

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ఒకటో డివిజన్‌లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, వైఎస్సార్ సీపీ మహిళా నేత షేక్ నూరిఫాతిమా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు గంగాధర్, అంజిరెడ్డి, సురేష్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.





రూ. 10కే ఓపీ వైద్య సేవలు

గుంటూరు ఈస్ట్: హోప్ విన్‌హాస్పిటల్స్ మూడో వార్షికోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి రూ. 10కే ఓపీ వైద్య సేవలు అందిస్తున్నామని ఆ హాస్పిటల్ అధినేత, సీనియర్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్ తెలిపారు. స్థానిక గుంటూరువారి తోట 7వ లైనులోని హోప్ విన్ హాస్పిటల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ వైద్య సేవల్ని పేదలకు నామమాత్రపు ఫీజులకు అందించాలనే ఉద్దేశంతో ఓపీ ఫీజును రూ. 10గా నిర్ణయించామని చెప్పారు. సమావేశంలో సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ షమ సుల్తానా, అర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి.వి.ఎస్.రాహుల్‌రెడ్డి హాస్పిటల్ మేనేజర్ పి.రాంబాబు పాల్గొన్నారు.

లివర్ సమస్యల్ని నిర్లక్ష్యం చేయొద్దు

గుంటూరు మెడికల్: లివర్ సమస్యల్ని అశ్రద్ధ చేయకుండా ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయాలని, లేనిపక్షంలో దీర్ఘకాలికంగా సమస్య వేధిస్తుందని డాక్టర్ కె.ఎస్.చందన్‌కుమార్ తెలిపారు. గుంటూరువారితోట 8వ లైనులోని కోస్టల్ కేర్ హాస్పిటల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లివర్ సమస్యలు రావడానికి కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్‌కు చెందిన గ్లెనిగల్స్ గ్లోబల్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రతినెలా గుంటూరులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అత్యాధునిక లివర్ వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్ కె.మురళి కోరారు. మెడికల్ సూపరింటెండెంట్ దివ్య, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.








హృదయపూర్వక ధన్యవాదములు
రైతన్నలకు సేవ చేసే భాగ్యం నాకు ప్రసాధించిన
మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి,
అందులకు సహాకరించిన పార్టీ నాయకులకు
నా హృదయపూర్వక
ధన్యవాదములు తెలియజేస్తూ...
నిమ్మకాయల రాజనారాయణ
చైర్మన్ - వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ, గుంటూరు